మహాన్ న్యూస్

# ఘనంగా సుంకర ఆధ్వర్యంలో రేగంటి జన్మదిన వేడుకలు!

**అన్నీ తానై పేదలకు అన్నదానం!**
**ప్రాణపదంగా పార్టీ కార్యక్రమాలు చేపడుతున్న సుంకర ఆంజనేయులు!**

**ద్వారకాతిరుమల మార్చి 17,** మండలంలో జి కొత్తపల్లి గ్రామం సొసైటీ అధ్యక్షులు రాగంటి రాంబాబు జన్మదిన వేడుకలు ఘనంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజా బంధువు సుంకర ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోపాలపురం నియోజకవర్గ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజు పాల్గొని వేధ మంత్రోచ్చారణల మధ్య బారీ కేక్ కట్ చేయించి ప్రత్యేక జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిపించారు. అనంతరం ప్రజా బంధువుగా ఉపాధి హామీ కూలీలకు సుంకర ఆంజనేయులు ఫలహారం, స్వీట్స్ పంపిణీ చేశారు. విచ్చేసిన అతిధులకు ప్రత్యేక బహుమతులు



ఆంజనేయులు చేతుల మీదగా అందించారు. రేగంటి జన్మదిన వేడుకలకు సుంకర ఆంజనేయులు అన్ని తానై ఆద్యంతాలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పలువురిని పార్టీలో ఆహ్వానించారు. దీంతో కూటమి మరింత పుంజుకుంది. పార్టీ కార్యక్రమాలను తన ప్రాణప్రదంగా జరిపిస్తూ పార్టీ శ్రేయస్సు కోసం నిరంతరం సుంకర ఆంజనేయులు కృషి చేస్తుండటంతో దిశాలువా కప్పి కూటమి



నాయకులు, పలువురు నేతలు సుంకర ఆంజనేయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీని మరింత అభివృద్ధి చేస్తానని తన ప్రాణం ఉన్నంత వరకు పేదల సేవలో కొనసాగుతానని ధీమా వ్యక్తం చేశారు. ఏఎం సి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు చేతుల మీదుగా రైతులకు ఉపయోగకరమైన షాపును సుంకర ఆంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ...

**మహాన్ న్యూస్,దుబ్బాక, మర్చి 17:** తాళం వేసిన ఇంట్లోకి చొరబడిన దొంగలు ఇంట్లోని బీరువాను పగలగొట్టి దానిలో ఉన్న నగదును ఎత్తుకెళ్లిన ఘటన దుబ్బాక పురపాలికలోని లచ్చపేట 11వ వార్డులో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం... లచ్చపేటకు చెందిన ఎండి.ఖాసింబి అనే మహిళ తన కుమారుని కుటుంబంతో కలిసి బీడీలు చుడుతూ, జీవనం కొనసాగిస్తోంది. రోజు మాదిరిగానే సోమవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన అనంతరం ఒక ఇంటికి తాళం వేసి, పక్కనే ఉన్న కుమారుడి ఇంట్లో నిద్రించేందుకు వెళ్ళింది. ఈ క్రమంలో సోమవారం అర్ధరాత్రి తాళం వేసిన ఇంట్లోకి ప్రవేశించిన గుర్తు తెలియని దొంగలు ఇంటి లోపల ఉన్న బీరువాను తెరచి, లాకర్ ను పగలగొట్టి దానిలో ఉన్న రూ.30వేల నగదును ఎత్తుకెళ్లారు.ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండడంతో, లోపలికి వెళ్లి చూడగా, బీరువా తెరిచి ఉండడంతో దానిలో ఉన్న రూ.30వేల నగదును దొంగలు చోరీ చేసినట్లు గుర్తించారు.వెంటనే కుటుంబ సభ్యులు దుబ్బాక పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సమాచారం అందుకున్న దుబ్బాక సీఐ రాజేష్, ఎస్ఐ కీర్తిరాజు క్లూస్ టీంతో కలిసి ఆధారాలు సేకరించారు. అనంతరం బాధితురాలు ఖాసింబి ఇచ్చిన ఫిర్యాదుతో




దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేశారు.


# తిరుపతిలో దుబ్బాక పరశురాములు కార్మిక రత్న నేషనల్ అవార్డు ప్రదానం

**మహాన్ న్యూస్, దుబ్బాక:మర్చి 17:** తిరుపతిలో మార్చి 15, ఆదివారం జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి, కార్మిక సంఘ నాయకుడు దుబ్బాక పరుశరాములు కార్మిక రత్న నేషనల్ అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డును అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డా. యు. సుబ్రమనియన్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అకాడమీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు సర్టిఫికెట్‌ను శాలువాతో సత్కరించి దుబ్బాక పరుశరాములను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దుబ్బాక పరుశరాములు గారు అనేక సంవత్సరాలుగా ఆర్టీసీలో సేవలందిస్తూ కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. ఆయన నేషనల్ మద్దూర్ యూనియన్ అధ్యక్షుడిగా పనిచేస్తూ కార్మిక సంఘాలతో అనేక ఉద్యమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. లాంటి సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు. సౌత్ ఇండియా రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి నుండి సుమారు 600 మంది ప్రతినిధులు ఈ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని దుబ్బాక పరుశరాములు తెలిపారు. అలాగే తనను ఎంపిక చేసిన అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు కుంభాల రవీందర్, గుర్రాల శ్రీనివాస్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# బంగారు లక్ష్మణ్ జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులు అర్పిస్తూన్న కర్నాటి

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 17** స్వర్గీయ బంగారు లక్ష్మణ్ గారి జయంతి సందర్భంగా మరొక్కసారి నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్ బంగారు లక్ష్మణ్ గారి జననం, 17,3,1939, ఆరోజున జన్మించినారు మరియు వీరి యొక్క మరణం, 1,3,2014, ఒక భారతీయ రాజకీయ నాయకుడు ఆయన భారతీయ జనతా పార్టీ మరియు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సభ్యులు ఆయన 2000 నుండి 2001 వరకు ఆ పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నాడు మరియు 1999 నుండి 2000 వరకు భారత ప్రభుత్వంలో రైల్వే శాఖ మంత్రిగా పనిచేసిన రక్షణ ఒప్పందం అవినీతి కేసులో ఆయనకు నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష విధించారు వీరి యొక్క జన్మస్థలం మా ప్రాంతవాసి మా జిల్లా వాసి శంషాబాద్ ప్రక్కన ఉన్నటువంటి సిద్ధాంతి గ్రామంలో జన్మించినారు వీరు మరణించే నాటికి వీరి యొక్క వయసు 74 సంవత్సరములు వీరి యొక్క మరణము సికింద్రాబాద్ వీరి యొక్క రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ వీరి యొక్క జీవిత భాగస్వామి సుశీల సంతానం బంగారు శృతి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారు విద్య బి ఏ ఎల్ ఎల్ బి వృత్తి రాజకీయం బంగారు లక్ష్మణ్ ప్రస్తుత తెలంగాణలోని మాదిగ కులంలో ఒక దళిత సమాజంలో జన్మించినారు అతని తండ్రి గారి పేరు నరసింహ తల్లి గారి పేరు శివమ్మ అతను హైదరాబాద్ లో బి ఏ ఎల్ ఎల్ బి పూర్తి చేశారు అతని భార్య సుశీల 14వ లోక్ సభ సభ్యురాలు ఆమె రాజస్థాన్లోని జలురు నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా ఎన్నికయ్యారు అతనికి ఒక కుమారుడు మరియు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు లక్ష్మణ్ చిన్న వయసులోనే రాజకీయాల్లోకి ప్రవేశించినారు 1975లో ఎమర్జెన్సీ సమయంలో ఆయన జైలు పాలయ్యారు 1996లో ఆయన రాజ్యసభకు ఎన్నికయ్యారు 1986 నుండి 88 వరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రస్తుతం ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం ఆ రాష్ట్రానికి బిజెపి అధ్యక్షులుగా పని చేసినారు 2000 నుండి 2001 మధ్య పార్టీ అధ్యక్షుడు తో సహా అనేక పదవులు చేపట్టినారు ఆయన పార్టీలో అనేక పదవులు ర్వహించినారు ఆయన బిజెపికి మొట్టమొదటి దళిత అధ్యక్షుడు 1980 నుండి 1985 మధ్యకాలంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రస్తుత తెలంగాణ శాసనమండలి సభ్యులుగా ఉన్నారు 1996 నుండి 2002 వరకు మధ్యకాలంలో గుజరాత్ తరపున రాజ్యసభ సభ్యుడుగా ఎన్నికయ్యారు ఆయన అక్టోబర్ నవంబర్ 1999 మధ్యకాలంలో ప్రణాళిక గణాంకాలు మరియు కార్యక్రమాలు అమలు శాఖ మంత్రిగా నవంబర్ 1999, నుండి ఆగస్టు 2000 వరకు రైల్వే శాఖ మంత్రిగా మంత్రివర్గంలో పనిచేశారు 1953లో 12 ఏళ్ల వయసులో ఆయన ఆర్ఎస్ఎస్ లో చేరి అనేక సంస్థగత బాధ్యతలు నిర్వహించినారు మరియు 1969 లో జనసంఘ పార్టీలో క్రియాశీలక సభ్యులు అయ్యారు ఈ లోగా 1958లో ఆంధ్ర ప్రదేశ్ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో ప్రభుత్వ సేవలు చేరారు ఆయన హైదరాబాదులోని నాంపల్లి లోని ఉన్నత పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించి ఉన్నారు విశ్వవిద్యాలయం పరిధిలో ఈవినింగ్ కాలేజ్ ఆఫ్ , లా ఎల్.ఎల్.బి కూడా పూర్తి చేసినారు ఆయన కార్మిక వర్గం ఉద్యమంలో చురుకుగా అనుబంధం కలిగి ఉండి యూనియన్ కార్యకలాపాలకు నాయకత్వం వహించినారు మరియు ఇన్ని పదములు చేపట్టిన మా




ప్రాంత బిడ్డ మా శంషాబాద్ బిడ్డ మా దళిత బిడ్డ నేడు వీరి యొక్క జయంతి సందర్భంగా అభినందనలు శు భాకాంక్షలు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ ఫీచర్ సిటీ జేపీసీ గౌరవ అధ్యక్షులు, కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ, కె ఎం ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, మనోహర్ అను నాలుగు పదములు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్ గారు

## హామీల అమలు కోసం తహసీల్దార్ గారికి వినతిపత్రం....



**మహాన్ న్యూస్, నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలో ని తహసీల్దార్** కార్యాలయం లో నాయబ్ తహసీల్దార్ గారికి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది...ఈ కార్యక్రమం లో అధ్యక్షులు బర్కుంట నరేందర్ గారు మాట్లాడుతూ రాష్ట్రం లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల పాలనలో ఇప్పటి వరకు ఆరు గ్యారంటీలను, 420 హామీలకు ఈ బడ్జెట్ లోనైనా నిధులు కేటాయించాలని అదేవిధంగా రైతులకు ఇస్తా అన్నటువంటి రైతుభరోసా, వ్యవసాయ కూలీలకు ఆర్థిక సహాయశీ కోసం కూడా వెంటనే నిధులు ఇచ్చి రైతులను ఆదుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అర్జున్ సింగ్, సర్పంచ్ ప్రవీణ్, నాయకులు చందు, దత్తురాం, గంగారాం, రాజు,సుధాకర్,సాయన్న, అశోక్, సాయిదత్తు, రమేష్, లక్ష్మణ్,సంతోష్ లు పాల్గొన్నారు..

## ధర్మాజిపేట పాఠశాలకు ఆర్ ఓ వాటర్ ప్లాంట్ అందజేత




**మహాన్ న్యూస్, దుబ్బాక మర్చి 17:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మద్దుల గాల్ రెడ్డి ప్రోత్సాహంతో మద్దుల రాజీవ్ రెడ్డి (ఖాజీపూర్) సహకారంతో ౼ా వాటర్ ప్లాంట్‌ను అందజేశారు. వేసవి కాలంలో విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్మెట యేసురెడ్డి, దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, సి.ఆర్.పి. నవీన్,రాజేందర్,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ పలు కార్యాలయాలను సందర్శించారు.

**మహన్ న్యూస్ మార్చ్ 17( నిర్మల్ జిల్లా. జిల్లా అడిషనల్ కలెక్టర్ బి వెంకటేశ్వర్లు** మంగళవారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని. ప్రభుత్వం పాఠశాలను. మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులను చేతిలో తీసుకొని పరిశీలించారు. రక్తపరీక్ష గదిని. స్టోర్ రూమ్ . చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడినారు. ఆరోగ్య కేంద్ర



పరిసరాలను పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వము ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 ప్రణాళిక కార్యక్రమానికి చెప్పటం జరిగిందని. గ్రామాలలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విజ్ ష్ ఆరోగ్య సిబ్బంది. ఎంఈఓ విజయ్ కుమార్. ఎంపీ ఓ భూమేష్. ఉపాధి హామీ ఎపిఓ. టెక్నికల్ అసిస్టెంట్. ఐకెపి ఎపిఎం సిసిలు స్థానిక సర్పంచ్ కుందుర్ సాయినాథ్. ఉప సర్పంచ్ గంగాధర్ పలువురు పాల్గొన్నారు

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందిగామ మున్సిపాలిటీ కౌన్సిలర్లు,

**కోఆప్షన్ సభ్యులను సన్మానించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.**

17/03/2026, మంగళవారం. నందిగామ మున్సిపాలిటీ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో గెలుపొంది, పార్టీ మారకుండా ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తయిన కౌన్సిలర్లు,



కోఆప్షన్ సభ్యులను మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిస్థితులు తారుమారైన, అధికారం కోల్పోయిన అధికార పార్టీ ప్రలోభాలకు లోనవ్వకుండా చివరివరకు పార్టీకి అండగా నిలిచిన కౌన్సిలర్లు ఓర్సు లక్ష్మీ గారు, పాకాలపాటి కృష్ణ గారు, షేక్ యాకుబ్ అలీగారు, కోఆప్షన్ సభ్యులు మన్నెం దాసు గారు, షేక్ జాఫర్, షేక్ తెహరోన్నిసబేగంల సేవలను కొనియాడారు. వీరందరికీ పార్టీలో సమూచితస్థానం కల్పిస్తామని తెలిపారు. అనంతరం నాయకులు వారి అనుభవాలను అందరితో పంచుకొని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందిగామ పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

